

రేవంత్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న రాష్ట్ర వీరశైవ లింగాయత్ లింగ బలిజ సంఘం ప్రతినిధులు

లింగాయత్ కార్పొరేషన్ ఏర్పాటుపై హర్షం

పంజాగుట్ట, మార్చి 24 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ రాష్ట్రంలో అత్యధిక జనాభా ఉన్న వీరశైవ లింగాయత్ లింగ బలిజల కోసం రాష్ట్ర ప్రభుత్వం లింగాయత్ కార్పొరేషన్ ఏర్పాటు చేయడం పట్ల రాష్ట్ర వీరశైవ లింగాయత్ లింగ బలిజ సంఘం హర్షం వ్యక్తంచేసింది. ఆదివారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో తమ కార్పొరేషన్ ఏర్పాటుకు సహకరించిన సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సంగమేశ్వర్, ప్రధాన కార్యదర్శి దినేష్ పాటిల్, కోశాధికారి రాచప్పా, కేంద్ర కమిటీ సభ్యుడు శివకుమార్ తదితరులు సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రులు దామోదరం రాజ నర్సింహ, పొన్నం ప్రభాకర్, మాజీ ఎంపీ సురేష్ షెట్కార్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో సంఘం నాయకులు మధుసూదన్, శివ కుమార్, శ్రావణి, విద్యుల్లత, తదితరులు పాల్గొన్నారు.



ప్రపంచ కవితా దినోత్సవం సందర్భంగా రవీంద్రభారతిలో ఆదివారం సాయంత్రం కవి సంధ్య పత్రికను ఆవిష్కరిస్తున్న ప్రముఖ కవి శివారెడ్డి, కవిసంధ్య నిర్వాహకుడు కవి శిఖామణి, కవులు దాట్లవేవదానం రాజు, సుధామ, కొప్పర్తి వెంకటరమణ, వాడ్రేవు చినవీరభద్రుడు, యార్లగడ్డ రాఘవేంద్రరావు, శీలా సుభద్రాదేవి తదితరులు

- రవీంద్రభారతి (హైదరాబాద్)



అభివాదం చేస్తున్న ఎంపీ ఆర్.కృష్ణయ్య, తదితరులు

కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలి

రాంనగర్, మార్చి 24 (ఆంధ్రజ్యోతి): కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని రాజ్యసభ సభ్యుడు ఆర్. కృష్ణయ్య డిమాండ్ చేశారు. ఆదివారం విద్యానగర్‌లో కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో కృష్ణయ్య మాట్లాడుతూ.. రాష్ట్రంలో పలు విభాగాల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు లక్షా యాభైవేలమంది ఉన్నారని, సుమారు 17 ఏళ్ల నుంచి పనిచేస్తున్నారని అన్నారు. తమిళనాడు, కేరళ, పశ్చిమ బెంగాల్, పంజాబ్, రాజస్థాన్ తదితర రాష్ట్రాలలో కాంట్రాక్ట్ ఉద్యోగులను పర్మినెంట్ చేశారని, అదే తరహాలో రాష్ట్రంలో పనిచేస్తున్న వారిని పర్మినెంట్ చేయాలన్నారు. కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జాతీయ కన్వీనర్ గుజ్జ కృష్ణ, నాయకులు భరత్, నీల వెంకటేష్, పి.సుధాకర్, వెంకటేష్, నందగోపాల్, రామ్మోహన్, జి.ఉదయ్ నేత తదితరులు పాల్గొన్నారు.



ట్విన్ సిటీ 10కే రన్‌లో పాల్గొన్న యువత

ఉత్సాహంగా ట్విన్ సిటీ 10కే రన్

ఖైరతాబాద్, మార్చి 24 (ఆంధ్రజ్యోతి): మహిళలు వంటగదికే పరిమితం కాకుండా పిల్లలతో కలసి ఫిట్‌నెస్ కోసం వ్యాయామం, నడక చేయాలని హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ రజని సూచించారు. ఆదివారం సంజీవయ్య పార్కు నుంచి పీపుల్స్ ప్లాజా వరకు మహిళల ఫిట్‌నెస్ కోసం గ్లోబల్ ఈవెంట్స్, వాక్ ఫిట్ సంస్థలు సంయుక్తంగా ట్విన్ సిటీ 10కే రన్ పేరిట 5కే, 10కే పరుగులను వేరువేరుగా నిర్వహించారు. దీనిని జస్టిస్ రజని జెండా ఊపి ప్రారంభించారు.

డాక్టర్ తోట దయాకర్ మృతి తీరని లోటు

- **ఆహా అధ్యక్షుడు డాక్టర్ మార్తా రమేష్**



డాక్టర్ తోట దయాకర్ (ఫైల్)

హైదరాబాద్ సిటీ, మార్చి 24 (ఆంధ్రజ్యోతి): అసోసియేషన్ ఆఫ్ హెల్త్ అండ్ హాస్పిటల్ అడ్మినిస్ట్రేటర్స్(ఆహా) వ్యవస్థాపక అధ్యక్షుడు, గౌరవ సలహాదారుడు డాక్టర్ తోట దయాకర్ మరణం తమకు తీరని లోటని సంఘం అధ్యక్షుడు డాక్టర్ మార్తా రమేష్ తెలిపారు. ఆయన ఆదివారం కూకట్‌పల్లిలోని డాక్టర్ రాందేవ్‌రావు ఆస్పత్రిలో మరణించారని తెలిపారు. ఈ సందర్భంగా ఆస్పత్రికి వెళ్లి ఆయన పార్థీవ దేహానికి నివాళ్లు అర్పించినట్లు తెలిపారు. ఆహా ప్రతినిధులు మసూద్ అహ్మద్, వైద్యులు నరేందర్‌కుమార్, వెల్మర్తి శ్రీనివాస్, విజయరెంటమ్, పి.సత్యానారాయణ, కెటిరెడ్డి, జీవీకే ఆచార్యులు, ఎన్.సత్యనారాయణ, శ్రీనివాస్ కౌడగాని తదితరులు ఆయన మరణం పట్ల సంతాపం వ్యక్తం చేశారు.



ట్రోఫీ ప్రదానం చేస్తున్న జగన్‌మోహన్

వెటరన్స్ క్రికెట్ విజేత హైదరాబాద్ హీరోస్

హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి క్రీడాప్రతినిధి): వెటరన్స్ క్రికెట్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ (వీసీఏటీ) ఆధ్వర్యంలో నిర్వహించిన మాస్టర్స్ ప్రీమియర్ లీగ్ (ఎంపీఎల్)లో హైదరాబాద్ హీరోస్ జట్టు విజేతగా నిలిచింది. ఆదివారం జరిగిన ఎంపీఎల్ ఫైనల్లో తొలుత బ్యాటింగ్ చేసిన హైదరాబాద్ 5 వికెట్ల నష్టానికి 157 పరుగులు చేసింది. ఛేదనలో రంగారెడ్డి రాయల్స్ 7 వికెట్లు కోల్పోయి 119 పరుగులే చేసి పరాజయం పాలైంది. విజేత, రన్నరప్ జట్లకు హెచ్‌సీఏ అధ్యక్షుడు జగన్మోహన్ రావు ట్రోఫీలను, నగదు బహుమతులను ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వెటరన్ క్రికెటర్లు వర్ధమాన, యువ క్రికెటర్లకు స్ఫూర్తిప్రదాతలని కొనియాడారు. ఎండ, వయసును లెక్క చేయకుండా పోటాపోటీగా ఆడిన ఇరు జట్ల క్రికెటర్లను అభినందించారు. ఈ కార్యక్రమంలో వీసీఏటీ వ్యవస్థాపక సభ్యుడు కన్నన్, సురేంద్ర అగర్వాల్, ఎస్పీవైరెడ్డి, జితేంద్ర తదితరులు పాల్గొన్నారు.

భూదాన్ భూముల కబ్జా యత్నం

- కూకట్‌పల్లిలో విలువైన ప్రభుత్వ భూమి ఆక్రమణకు యత్నం
- అడ్డుకున్న అధికారులు.. కబ్జాదారులపై కేసు



కూకట్‌పల్లి ఏవీబీపురంలో భూదాన్ భూమి

కూకట్‌పల్లి, మార్చి 24 (ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లిలోని కోట్ల రూపాయల విలువైన భూదాన్ భూమిపై కబ్జాదారులు కన్నేశారు. ప్రభుత్వ ఆధీనంలో ఉన్న భూమిలో ప్లాట్స్ చేసి విక్రయించేందుకు రంగంలోకి దిగారు. సమాచారం అందుకొన్న అధికారులు ఆక్రమణలను అడ్డుకొన్నారు. ఇదంతా కూకట్‌పల్లి ఏవీబీపురానికి అనుకొని ఉన్న భూదాన్ భూమిలో కొంతకాలంగా కొనసాగుతున్న వ్యవహారం. వివరాల్లోకి వెళితే.. కూకట్‌పల్లి మండలం పరిధిలోని 353, 354 సర్వే నెంబర్లలో సుమారు 24 ఎకరాల భూధాన్ భూమి ఉంది. గతంలో ఇక్కడి భూదాన్ భూమిలోని 7 ఎకరాల్లో పేదలకు పట్టాలు ఇచ్చారు. ఇంకో 17 ఎకరాల భూదాన్ భూమి ప్రభుత్వ ఆధీనంలో ఉంది. సదరు భూమిని స్థానిక రెవెన్యూ అధికారులు కాపాడుకొంటూ వస్తున్నారు.



ప్రైవేటు వ్యక్తులు సర్వే చేస్తూ మార్కింగ్ చేస్తున్న దృశ్యం

కబ్జాకు బీజం పడిందిలా..

గత బీఆర్‌ఎస్ ప్రభుత్వ హయాంలో ఖాళీగా ఉన్న భూదాన్ భూమిపై కబ్జాదారుల కన్ను పడింది. రెండేళ్ల క్రితం రాజేందర్‌రెడ్డి అనే వ్యక్తి కూకట్‌పల్లిలోని భూదాన్ భూమికి సంబంధించి నకిలీ పట్టాలు సృష్టించి విక్రయించే ప్రయత్నం చేశాడు. సమాచారం అందుకొన్న అప్పటి తహసీల్దార్ ఆక్రమణలను అడ్డుకోవడంతో పాటు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఇదిలా ఉంటే తాజాగా ఈనెల 22న కబ్జాదారుడు రాజేందర్‌రెడ్డితో పాటు మరో పది మంది భూదాన్‌భూమిని ఆక్రమించి ప్లాట్స్ చేసే ప్రయత్నం చేశారు. ప్రైవేటు సర్వే ద్వారా ప్లాట్స్‌గా విభజించి మార్కింగ్ వేసేందుకు యత్నించారు. విషయం తెలుసుకొన్న స్థానికులు జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. కలెక్టర్ ఆదేశాల మేరకు రంగంలోకి దిగిన రెవెన్యూ అధికారులు సర్వేను అడ్డుకోవడంతో పాటు ప్లాట్స్ నెంబర్స్ రాళ్లను తొలగించారు. కబ్జాదారులు అడ్డుకొనే ప్రయత్నం చేయడంతో పోలీసులు రంగప్రవేశం చేశారు. కబ్జాకు యత్నించిన రాజేందర్‌రెడ్డితో పాటు మరో 10 మందిపై తహసీల్దార్ స్వామి కూకట్‌పల్లి పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకొన్న పోలీసులు భూమి కబ్జా వ్యవహారంలో ఎవరి పాత్ర ఉందనే కోణంలో దర్యాప్తు చేస్తున్నారు.

ప్రభుత్వ భూమిని కాపాడతాం

కూకట్‌పల్లి ఏవీబీపురం ఆనుకొని ఉన్న 353, 354 సర్వేనెంబర్లలో సుమారు 17 ఎకరాల ప్రభుత్వ స్థలం ఉంది. దానిపై కొందరు కబ్జాదారులు తప్పుడు పట్టాలు సృష్టించి అమాయకులకు విక్రయించేందుకు ప్రయత్నిస్తున్నట్లు మా దృష్టికి వచ్చింది. రెండేళ్ల క్రితం ఇదే తరహాలో భూమిని ఆక్రమించేందుకు ప్రయత్నించిన వ్యక్తులపై పోలీసులకు ఫిర్యాదు చేయడంతో పాటు భూమి ఆక్రమణకు గురికాకుండా కాపాడగలిగాం. తాజాగా గతంలో కబ్జాకు యత్నించిన వారే మరోసారి రావడంతో అడ్డుకట్ట వేయడంతోపాటు పోలీసులకు ఫిర్యాదు చేశాం. ప్రభుత్వ ఆధీనంలో ఉన్న భూదాన్ భూమి కబ్జా కాకుండా కాపాడుకొంటాం.

- స్వామి, తహసీల్దార్ కూకట్‌పల్లి మండలం

గృహజ్యోతితో పెరగనున్న విద్యుత్ డిమాండ్!

- సమ్మర్‌లో రికార్డుస్థాయి వినియోగం
- మెట్రోజోన్‌లో 100 యూనిట్లలోపు విద్యుత్ కనెక్షన్లు 9.56 లక్షలు
- ఇప్పటివరకు గృహజ్యోతి లబ్ధిదారులు 4.5 లక్షలు



హైదరాబాద్ సిటీ, మార్చి 24 (ఆంధ్రజ్యోతి): గ్రేటర్‌లో విద్యుత్ డిమాండ్ రికార్డుస్థాయిలో పెరుగుతుంది. వేసవి ఉష్ణోగ్రతలతో పాటు గృహజ్యోతి పథకం కింద 200 యూనిట్లలోపు ఉచిత విద్యుత్ అమలుతో మార్చి, ఏప్రిల్, మే నెలల్లో మెట్రోజోన్‌లో విద్యుత్ డిమాండ్ రికార్డుస్థాయిలో పెరుగుతుందని విద్యుత్‌శాఖ అధికారులు అంచనా వేస్తున్నారు. మెట్రోజోన్‌లో 200 యూనిట్లలోపు విద్యుత్ వినియోగించే గృహవిద్యుత్ కనెక్షన్లు 15 లక్షల వరకు ఉండగా వాటిలో 100 యూనిట్లలోపు విద్యుత్ కనెక్షన్లు 9.56 లక్షలున్నాయి. మెట్రోజోన్ పరిధిలో 1-50 యూనిట్లలోపు విద్యుత్ కనెక్షన్లు 4.60 లక్షలు, 51-100 యూనిట్లలోపు విద్యుత్ కనెక్షన్లు 4.89 లక్షలు, 101-200 యూనిట్లలోపు గృహవిద్యుత్ కనెక్షన్లు 5.58 లక్షలు ఉన్నాయి. గృహజ్యోతి పథకం కింద గ్రేటర్‌లో మార్చి నాటికి 4.5 లక్షల మంది లబ్ధిదారులను గుర్తించారు. వేసవి నేపథ్యంలో మార్చి, ఏప్రిల్, మే నెలల్లో సాధారణం కంటే 20 శాతం డిమాండ్ అధికంగా నమోదవుతుంది. 100 యూనిట్లలోపు వినియోగిస్తున్న గృహజ్యోతి లబ్ధిదారుల్లో సుమారు 60 శాతం మంది ఉచిత విద్యుత్‌తో తమ గృహాల్లో ఎక్కువ విద్యుత్ వినియోగించే అవకాశాలున్నాయని విద్యుత్‌శాఖ అధికారులు అంచనా వేస్తున్నారు. సమ్మర్, ఉచిత విద్యుత్‌తో ఈ వేసవిలో డిమాండ్ రికార్డుస్థాయిలో నమోదవుతుందని విద్యుత్‌శాఖ భావిస్తోంది. విద్యుత్ డిమాండ్ ఏ స్థాయిలో పెరిగినా ఇబ్బందులు తలెత్తకుండా విద్యుత్‌శాఖ అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. రంగారెడ్డి జిల్లాలో ఎమ్మెల్సీ కోడ్‌తో గృహజ్యోతి పథకం కింద లబ్ధిదారులు ఎంపికైన వారికి జీరోబిల్లులు జారీచేయలేదు. ఎన్నికలకోడ్ ముగిసేవరకు గృహజ్యోతి లబ్ధిదారులను బిల్లులు చెల్లించాలని ఒత్తిడి తేవద్దని విద్యుత్‌శాఖ ఉన్నతాధికారులు సిబ్బందికి సూచించారు.

టీచర్లకు 'టెట్' టెన్షన్

(5వ పేజీ తరువాయి)

ఇందులో దాదాపు 25 శాతం మంది రిటైర్‌మెంట్‌కు దగ్గరలో ఉన్నారు.

ఎస్‌జీటీలకు టెట్-1 తప్పనిసరి..

స్కూల్ అసిస్టెంట్ ప్రమోషన్ కోసం ఎదురుచూస్తున్న సెకండరీ ఎడ్యుకేషన్ టీచర్(ఎస్‌జీటీ)లు తప్పనిసరిగా టెట్-1ను రాయాల్సిన పరిస్థితి నెలకొంది. ఇందులో అర్హత సాధిస్తేనే రానున్న రోజుల్లో వారికి ఎస్‌ఏ పదోన్నతి దక్కనుంది. అలాగే, ఇప్పటికే స్కూల్ అసిస్టెంట్ కేటగిరీలో ఉద్యోగం పొందిన వారు సైతం టెట్-2ను రాయాల్సి ఉంది. భవిష్యత్ లభించే హెచ్‌ఎం, గెజిటెడ్ హెచ్‌ఎం లాంటి పదోన్నతులకు కూడా టెట్-1 ప్రామాణికంగా తీసుకునే పరిస్థితి ఉండడంతో వారు కూడా ఇందులో పాస్ కావాల్సి ఉంది. కాగా, ఎన్‌సీటీఈ తాజా నిబంధనలతో ఎస్‌జీటీలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. 2010 నుంచి 2017 వరకు నిర్వహించిన టీచర్ రిక్రూట్‌మెంట్ టెస్ట్(టీఆర్‌టీ)లో ఉద్యోగం పొందిన ఉపాధ్యాయులు టెట్‌లో అర్హత సాధించేందుకు ప్రయత్నిస్తుండగా.. 1995 తర్వాత నుంచి ఉద్యోగంలో చేరిన వారు ఒత్తిడికి లోనవుతున్నారు. ఎందుకంటే వారందరూ దాదాపు రిటైర్‌మెంట్‌కు దగ్గరగా ఉండడంతో పరీక్షను ఎదుర్కోవడం కష్టం.

ఎన్నికలకు ముందు కొందరికి న్యాయం..

ఉపాధ్యాయుల పదోన్నతులపై గత బీఆర్‌ఎస్ ప్రభుత్వం ఏళ్ల తరబడి ఊరిస్తూ వచ్చింది. ఇదిగో.. అదిగో.. అంటూ సంవత్సరాలుగా కాలయాపన చేసింది. దీంతో చాలామంది ప్రమోషన్లు పొందకుండానే రిటైర్‌మెంట్ అయ్యారు. అసెంబ్లీ ఎన్నికలు సమీపించిన తరుణంలో గతేడాది సెప్టెంబర్, అక్టోబర్‌లో కొంతమందికి హడావుడిగా ప్రమోషన్లు కల్పించింది. తర్వాత షెడ్యూల్ రావడంతో ప్రక్రియకు బ్రేక్ పడింది. కాగా, అప్పుడు ఎస్‌జీటీలు స్కూల్ అసిస్టెంట్ కేడర్‌కు వెళ్లగా.. స్కూల్ అసిస్టెంట్లు.. హెచ్‌ఎంలుగా, గెజిటెడ్ హెచ్‌ఎంలుగా పదోన్నతులు పొందారు. అయితే, వారందరూ టెట్ నిబంధన లేకుండానే ప్రమోషన్ తీసుకున్నారని, ఇప్పుడు తమకు తప్పనిసరి చేయడం ఎంతవరకు న్యాయమని పలువురు ఎస్‌జీటీలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న విద్యా కార్యక్రమాలతోపాటు అభ్యసన శిక్షణలకు హాజరవుతూ విద్యార్థులకు మెరుగైన బోధనలు అందిస్తున్నామని, ఇలాంటి పరిస్థితుల్లో తమకు టెట్‌ను అర్హతగా చూపించడం తగదని వాపోతున్నారు. డీఈడీ, బీఈడీ పూర్తిచేసిన అభ్యర్థులకు టెట్ నిర్వహించి, టీఆర్‌టీ ద్వారా ఉద్యోగాలు అందించడం శుభపరిణామమని, తమకు టెట్‌ను ప్రతిబంధకంగా చూపి ప్రమోషన్లు అడ్డుకోవద్దని ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

కోచింగ్ తీసుకునేందుకు పరుగులు..

రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన టెట్ నోటిఫికేషన్ నేపథ్యంలో డీఈడీ, బీఈడీ పూర్తిచేసిన అభ్యర్థులతోపాటు పలువురు ఎస్‌జీటీలు, స్కూల్ అసిస్టెంట్లు సైతం కోచింగ్ తీసుకుంటున్నారు. ఇందులో భాగంగా కొందరు ఆఫ్‌లైన్‌లో సెంటర్లకు వెళ్తుండగా, మరి కొందరు ఆన్‌లైన్‌లో ఇంటి నుంచే శిక్షణ పొందుతున్నారు. భవిష్యత్ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని ముందస్తుగా టెట్‌ను సాధిస్తే బాగుంటుందనే ఎట్టుదలతో ఉన్నారు. ఏదేమైనా ప్రభుత్వ ఉపాధ్యాయులకు టెట్ అర్హత పరేషాన్ చేస్తోందని చెప్పవచ్చు.

గోశాల నుంచి ఆవుల అపహరణ

మన్సూరాబాద్, మార్చి 24(ఆంధ్రజ్యోతి): మన్సూరాబాద్ డివిజన్ జడ్జస్ కాలనీలోని గోశాల నుంచి దుండగులు ఆవులను అపహరించారు. అంతేకాకుండా మిగతా వాటికి కూడా మత్తు ఇవ్వటంతో ఒక ఆవు మరణించింది. వనస్థలిపురం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. వివరాల ప్రకారం.. మన్సూరాబాద్ జడ్జస్ కాలనీలోని శివాలయం వద్ద కాలనీవాసులు కొన్నేళ్లుగా ఆరు గోవులతో గోశాల నిర్వహిస్తున్నారు. అయితే ఆదివా రం తెల్లవారుజామున సదరు గోశాలలోని మూడు గోవులు కన్పించకపోవటంతో పాటు మిగతా మూడు కూడా మత్తులో కిందపడిపోయిన స్థితిలో స్థానికులకు కన్పించా యి. అయితే దుండగులు అన్ని గోవులను ఎత్తుకెళ్లటానికి వాహనంతో అక్కడికి వచ్చారని స్థానికులు భావిస్తున్నారు. వాటిని వాహనంలోకి ఎక్కించేందుకు మత్తు ఇచ్చి ఉంటారని, మూడింటిని వాహనంలో ఎక్కించి ఎత్తుకెళ్లారు. మిగ తా వాటికి మత్తు ఎక్కువై కిందపడిపోవటంతో వాటిని వ దిలేసి పారిపోయి ఉంటారని తెలుస్తుంది. స్థానికులు వెం టనే మూడు గోవులకు మత్తుకు విరుగుడు ఇంజక్షన్లు వే యించారు. అయినప్పటికీ ఒక గోవుకు మత్తు డోస్ ఎక్కువ కావటంతో నురగలు కక్కి చనిపోయింది. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

బెల్ట్‌షాపులపై పోలీసుల దాడులు..

- 27 మద్యం సీసాలు స్వాధీనం

బోరబండ, మార్చి 24(ఆంధ్రజ్యోతి): బెల్ట్ షాపులపై పోలీసులు దాడులు చేసి 27 మద్యం సీసాలను స్వాధీనం చేసుకున్న సంఘటన బోరబండ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. ఆదివారం ఇన్‌స్పెక్టర్ ఎస్.వి. శేఖర్ తెలిపిన వివరాల ప్రకారం.. బోరబండ పోలీస్ స్టేషన్ పరిధిలోని బంజారానగర్ కు చెందిన ఓ మహిళ బెల్ట్ షాపు నిర్వహిస్తుందని తెలుసుకొని సిబ్బందితో కలిసి దాడులు చేశారు. ఆ మహిళ వద్ద నుంచి 27 సీసాలను స్వాధీనం చేసుకుని అరెస్టు చేశారు. బెల్ట్ షాపు నిర్వాహకులతో పాటు వారికి మద్యం అందిస్తున్న వైన్ షాపుల యాజమాన్యంపై చర్యలు ఉంటాయన్నారు. బెల్ట్ షాపులు నిర్వాహకులను అరెస్టు చేసి జిల్లా మేజిస్ట్రేట్ ముందు బైండోవర్ చేస్తామని ఇన్‌స్పెక్టర్ శేఖర్ తెలిపారు.

హైదరాబాద్‌లో ఖేలో ఇండియా సైక్లింగ్ లీగ్

హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి క్రీడాప్రతినిధి): ఖేలో ఇండియా మహిళల సైక్లింగ్ లీగ్‌కు హైదరాబాద్ ఆతిథ్యమిస్తోంది. ఈనెల 30, 31 తేదీల్లో లీగ్‌ను నిర్వహిస్తున్నారు. ఈ లీగ్‌లో పాల్గొనాలనే ఆసక్తి గల వారు ఈనెల 27లోపు తమ పేర్లను ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవాల్సి ఉంది. వివరాలకోసం ఆర్గనైజింగ్ సెక్రటరీ మాక్స్‌వెల్ (9399395066), రేస్‌సెక్రటరీ పాషా(7675805997)ను సంప్రదించవచ్చు.

నేడు అయ్యప్ప జన్మనక్షత్రం

బంజారాహిల్స్, మార్చి 24 (ఆంధ్రజ్యోతి): అయ్యప్ప జన్మనక్షత్రం పురస్కరించుకొని శ్రీనగర్‌కాలనీ వెంకటేశ్వరస్వామి దేవాలయ ప్రాంగణంలో ఉన్న అయ్యప్ప స్వామి దేవాలయంలో సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారు. ఉదయం స్వామి వారికి ప్రత్యేక సుప్రభాత సేవ, గణపతి హోమం, నెయ్యితో మహాన్యాస పూర్వక రుద్రాభిషేకం, పడిపూజ, అన్నదానం, సాయంత్రం పల్లకి సేవ నిర్వహించనున్నట్టు ఆలయ ఈవో లావణ్య తెలిపారు. భక్తుల కోసం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్టు ఆమె చెప్పారు.



సీపీ బ్రౌన్‌కు నివాళులర్పిస్తున్న దామోదర్, జనార్దనమూర్తి తదితరులు

మహనీయుడు సీపీ బ్రౌన్

చిక్కడపల్లి, మార్చి 24 (ఆంధ్రజ్యోతి): వేమన పద్యాలు అర్థసహిత తాత్పర్యంతో తెలుగు జాతికి అందించిన మహనీయుడు సీపీ బ్రౌన్ అని పోలీస్‌హౌసింగ్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ కోలేటి దామోదర్ అన్నారు. త్యాగరాయగానసభ ఆధ్వర్యంలో ఆదివారం శతాబ్దిపూర్వ మహనీయుల యాది కార్యక్రమంలో భాగంగా సీపీ బ్రౌన్ సంస్మరణ సమావేశం గానసభ అధ్యక్షుడు కళా జనార్దనమూర్తి అధ్యక్షతన జరిగింది. దామోదర్ మాట్లాడుతూ.. తెలుగు భాష వ్యాకరణమునకు మార్గం చూపిన తెలుగు భాషోద్ధారకుడు బ్రౌన్ అని అన్నారు. సాహితీకిరణం సంపాదకుడు పొత్తూరి సుబ్బారావు, కళాభిమాని గుదిబండి వెంకటరెడ్డి, గాయకులు రామసుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.



పద్మారావును కలిసిన గజ్జెల ఆనంద్, తదితరులు

పద్మారావును సికింద్రాబాద్ నుంచి గెలిపించుకుంటాం

ఖైరతాబాద్, మార్చి 24 (ఆంధ్రజ్యోతి): పార్లమెంటు ఎన్నికల్లో సికింద్రాబాద్ అభ్యర్థి పద్మారావుకు ఖైరతాబాద్ నియోజకవర్గం నుంచి స్పష్టమైన మెజారిటీ వచ్చేలా కష్టపడతామని నియోజకవర్గ నేత గజ్జెల ఆనంద్ కుమార్ తెలిపారు. బీఆర్‌ఎస్ కార్యకర్తలతో విస్తృత ప్రచారం చేసి పద్మారావును సికింద్రాబాద్ నుంచి గెలిపించుకుంటామని ఆనంద్ తెలిపారు. ఆదివారం ఆయన పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలసి పద్మారావును కలసి సంఘీభావం తెలిపారు. ఇందులో నాయకులు శ్రీనివాస్, రాకేష్ ఉన్నారు.

వాహనాల తనిఖీల్లో మద్యం సీసాల పట్టివేత

బంజారాహిల్స్, మార్చి 24 (ఆంధ్రజ్యోతి): వాహనాల తనిఖీల్లో అక్రమంగా మద్యం సీసాలను తరలిస్తున్న వ్యక్తిపై కేసు నమోదు అయింది. బంజారాహిల్స్ పోలీసులు ఈ నెల 23న రోడ్డు నెంబరు 11లో వాహనాల తనిఖీలు చేపట్టారు. ఓ ఆటోను ఆపి తనిఖీ చేయగా అందులో 22,760 రూపాయలు విలువ చేసే 130 మద్యం సీసాలు ఉన్నాయి. పోలీసులు వాటిని స్వాధీనం చేసుకొని మద్యం తరలిస్తున్న గౌరీశంకర్‌కాలనీకి చెందిన ప్రకాష్ మోహంతిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

నిషేధిత సమయంలో భారీ వాహనాలు రాక

బంజారాహిల్స్, మార్చి 24 (ఆంధ్రజ్యోతి): నిషేధిత సమయంలో భారీ వాహనాలతో వచ్చిన పలువురిపై బంజారాహిల్స్ పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ నెల 23న బంజారాహిల్స్‌రోడ్డు నెంబరు 2 ఎన్‌టీఆర్ ట్రస్టు భవన్ వద్ద నిషేధిత సమయంలో ఆరు రెడీ మిక్స్ లారీలు ప్రవేశించాయి. వీటి వల్ల ట్రాఫిక్ ఆటంకాలు ఏర్పడటంతో పోలీసులు వాహనాలను సీజ్ చేసి డ్రైవర్లపై కేసు నమోదు చేశారు. బంజారాహిల్స్ రోడ్డు నెంబరు 12 అగ్రసేన్ మహారాజ్ చౌరస్తా వద్ద రెండు భారీ ట్రక్కులు ప్రవేశించాయి. పోలీసులు నిర్వాహకులతో పాటు డ్రైవర్లపై కేసు నమోదు చేశారు.



వ్యర్థాలను తొలగించి ముగ్గులు వేసిన పారిశుధ్య కార్మికులు, పొదుపు సంఘాల మహిళలు

పారిశుధ్య ఆటోలోనే చెత్త వేయాలి

పంజాగుట్ట, మార్చి24 (ఆంధ్రజ్యోతి): ఇళ్లలోని వ్యర్థాలను ఎక్కడపడితే అక్కడ పడేయవద్దని, ఇంటి వద్దకు వచ్చే పారిశుధ్య ఆటోలలోనే వేయాలని స్వచ్ఛంద, పొదుపు సంఘాల ప్రతినిధులు అన్నారు. పంజాగుట్ట ప్రేమనగర్ అంబేడ్కర్ కమ్యూనిటీ హాల్ ప్రాంతంలో స్థానికులు రాత్రి వేళల్లో వ్యర్థాలను వేస్తుండడంతో ఆదివారం పొదుపు సంఘాలు, మహిళా సమాఖ్య కార్యవర్గ సభ్యులు, పారిశుధ్య కార్మికులతో కలిసి వ్యర్థాలను తొలగించారు. మహిళా సమాఖ్య అధ్యక్షురాలు మధురవేణి, జ్యోతి, జీహెచ్‌ఎంసీ పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు.



లేక్ వ్యూ పార్కు, పరిశుభ్రతపై ప్రచారం నిర్వహిస్తున్న వాకర్లు, జీహెచ్‌ఎంసీ సిబ్బంది

పార్కులో చెత్త, వ్యర్థాలు వేస్తే జరిమానా

ఖైరతాబాద్, మార్చి 24 (ఆంధ్రజ్యోతి): లేక్ వ్యూ పార్కును పరిశుభ్రంగా ఉంచుకోవడంలో స్థానికులందరూ సహకరించాలని కోరుతూ అందులో వాకింగ్ చేసే వాకర్లు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఆదివారం వాకింగ్ అనంతరం హెచ్‌ఎండీఏ, జీహెచ్‌ఎంసీ సిబ్బందితో కలసి పార్కును ఆనుకొని ఉన్న మహాభారత్‌నగర్, మారుతీనగర్‌లలో ఇంటింటి ప్రచారం చేశారు. తమ ఇళ్లలోని చెత్తను పార్కులో వేయడం ద్వారా వాకర్లకు, పార్కులోని ఆహ్లాదభరిత వాతావరణానికి ఇబ్బందులు తలెత్తుతున్నాయని, ఇకపై చెత్త, డ్రైనేజీ వ్యర్థాలు పార్కులోకి వస్తే అధికారులతో జరిమానా వేయిస్తామని అన్నారు. ఇందులో వివేకానంద సేవాసమితి అధ్యక్షుడు ఉదయ్ భాస్కర్, ప్రతినిధి ధర్మరాజు, పరమేష్, గోవింద్, నర్సింగ్, సంజీవ్, నగేష్, చిట్టి, శంకర్ తదితరులు పాల్గొన్నారు.



ఎల్‌ఈఎఫ్ చర్చిలో చిన్నారుల ప్రదర్శనలు

భక్తి శ్రద్ధలతో మట్టల ఆదివారం

ఖైరతాబాద్, మార్చి 24 (ఆంధ్రజ్యోతి): సిలువ వేయడానికి ముందు ఆదివారం యెరూషలేములో క్రీస్తును ఊరేగించిన సందర్భాన్ని గుర్తు చేస్తూ మట్టల ఆదివారం సందడిగా నిర్వహించారు. ఖైరతాబాద్ లేమన్స్ ఎవాంజెలికల్ ఫెలోషిప్ (ఎల్‌ఈఎఫ్) చర్చిలో ప్రత్యేక కార్యక్రమాలు జరిగాయి. ఈ సందర్భంగా చర్చి ఫాదర్ బ్రదర్ అబ్రహం మట్టల ఆదివారం ప్రత్యేకతను తెలియజేశారు. ఇందులో బ్రదర్ జాకబ్ రాజ్, పెద్ద సంఖ్యలలో చిన్నారులు పాల్గొన్నారు.

మెటబాలిక్ సిండ్రోమ్‌పై అవగాహన అవసరం

● ప్రొఫెసర్ గెర్వార్డ్ కాన్వే

రాంగోపాల్‌పేట్, మార్చి 24 (ఆంధ్రజ్యోతి) : పీసీఓఎస్, మెటబాలిక్ సిండ్రోమ్‌పై వైద్యరంగంలోని వారికి అవగాహన అవసరమని యూనివర్సిటీ కాలేజ్ లండన్ హాస్పిటల్స్ ప్రొఫెసర్ గెర్వార్డ్ కాన్వే అన్నారు. సికింద్రాబాద్ మినిస్టర్‌రోడ్డులోని కిమ్స్ ఆస్పత్రిలో పీసీఓఎస్ సొసైటీ ఆఫ్ ఇండియా, కిమ్స్ ఫెర్టిలిటీ సెంటర్ సంయుక్త అధ్వర్యంలో ఆదివారం పీసీఓఎస్, మెటబాలిక్ సిండ్రోమ్‌పై అవగాహన సదస్సు జరిగింది. ముఖ్యఅతిథిగా హాజరైన గెర్వార్డ్ కాన్వే జ్యోతి ప్రజ్వలన చేసి సదస్సును ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పాలీసిస్టిక్ ఓవరీస్ సిండ్రోమ్ (పీసీఓఎస్)లో మధుమేహం, అధిక రక్తపోటు, కొలెస్ట్రాల్ లాంటి మెటబాలిక్ సమస్యలు ఉంటాయని, వీటిని జీవనశైలి మార్పు ద్వారానే అధిగమించవచ్చన్నారు. సదస్సు కన్వీనర్, సంతాన సాఫల్య నిపుణురాలు, కిమ్స్ ఫెర్టిలిటీ విభాగాధిపతి డాక్టర్ ఎస్.జయంతి మాట్లాడుతూ దేశంలో దాదాపు 20 శాతం మహిళల్లో పీసీఓఎస్ సంబంధిత సమస్యలున్నాయని, దీనివల్ల ఒక్కో వయస్సులో ఒక్కో తరహా సమస్యలు వస్తాయని వివరించారు. మెటబాలిక్ సిండ్రోమ్‌ను నయం చేయడంలో ఇటీవల కాలంలో వస్తున్న ఆధునిక విధానాలపై అవగాహన కల్పించేందుకే సదస్సు నిర్వహించినట్టు చెప్పారు. డాక్టర్ వైజయంతి మాట్లాడుతూ పీసీఓఎస్ ఉన్న మహిళల్లో 70 శాతం మందికి ఊబకాయం ఉంటోందని, అలాంటి వారు కనీసం 5 నుంచి 10 శాతం బరువు తగ్గినా ప్రయోజనం ఉంటుందని ఉన్నారు. పీసీఓఎస్ సొసైటీ ఆఫ్ ఇండియా వ్యవస్థాపక అధ్యక్షురాలు డాక్టర్ దురుషా మాట్లాడుతూ పీసీఓఎస్ సమస్యను వైద్యరంగంలోని ప్రతి ఒక్కరూ గుర్తించాలని అన్నారు. సదస్సులో యూనివర్సిటీ కాలేజ్ లండన్ హాస్పిటల్స్ డాక్టర్ ఎఫియా యాస్మిన్, పీసీఓఎస్ సొసైటీ ఆఫ్ ఇండియా ఉపాధ్యక్షుడు, పద్మశ్రీ అవార్డు గ్రహీత డాక్టర్ శశాంక్ ఆర్ జోషి, సదస్సు కో కన్వీనర్ డాక్టర్ కాంతి బన్సల్, కర్నాటకకు చెందిన ప్రముఖ వైద్య నిపుణురాలు డాక్టర్ శోభనా పట్టేడ్, డాక్టర్ బాలాంబ, ఎండోక్రైనాలజిస్టులు ప్రసూన్‌దేవ్, హరికుమార్, స్మితా నల్లా, లీనతా జక్కిడి, కవితా శాఖమూ రి, కిషోర్ బస్కే, సీనియర్ కార్డియాలజిస్ట్ దయాసాగర్ రావు, పలువురు న్యూట్రీషన్లు, కోల్‌కతా, మహారాష్ట్ర, గుజరాత్, రాజస్థాన్, మధ్య ప్రదేశ్, బీహార్, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాలకు చెందిన 150 మంది వైద్యులు పాల్గొన్నారు.


జ్యోతి ప్రజ్వలన చేస్తున్న ప్రొఫెసర్ గెర్వార్డ్ కాన్వే


తలసాని శ్రీనివాస్‌యాదవ్‌తో రక్తదాన శిబిరం నిర్వాహకులు

రక్తదానానికి యువత ముందుకు రావాలి

రెజిమెంటల్‌బజార్, మార్చి 24 (ఆంధ్రజ్యోతి): యువత రక్తదానం చేయడానికి స్వచ్ఛందంగా ముందుకు రావాలని మాజీ మంత్రి, సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. ఆదివారం మోండా డివిజన్ ఆదయ్యనగర్‌లో భగత్‌సింగ్ వర్ధంతి సందర్భంగా ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరాన్ని ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత భగత్‌సింగ్‌ను స్ఫూర్తిగా తీసుకోవాలని అన్నారు. ప్రతి సంవత్సరం భగత్‌సింగ్ వర్ధంతి సందర్భంగా రక్తదాన శిబిరాన్ని నిర్వహిస్తున్న నిర్వాహకులను అభినందించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు తలసాని స్కైలాబ్ యాదవ్, నాగులు, రాములు, నిర్వాహకులు నరేస్, శివ, ప్రమోద్, చరణ్, రోహన్, శ్రవణ్ పాల్గొన్నారు.



జర్నలిస్ట్ శ్రీకాంత్‌కు చెక్కును అందజేస్తున్న భాగ్యనగర్ జర్నలిస్ట్ యూనియన్ నాయకులు

అనారోగ్యానికి గురైన జర్నలిస్ట్‌కు ఆర్థికసాయం

బౌద్ధనగర్, మార్చి 24 (ఆంధ్రజ్యోతి): అనారోగ్యానికి గురైన జర్నలిస్ట్‌ను వారాసిగూడకు చెందిన భాగ్యనగర్ జర్నలిస్ట్ యూనియన్ నాయకులు ఆదుకున్నారు. జడ్చర్లకు చెందిన జర్నలిస్ట్ పటేల్ శ్రీకాంత్ కొద్దిరోజుల నుంచి అనారోగ్యంతో బాధపడుతున్నాడు. స్పందించిన భాగ్యనగర్ జర్నలిస్ట్ యూనియన్ నాయకులు 22 వేల చెక్కు, బియ్యం, నిత్యావసర సరుకులను శ్రీకాంత్‌కు అందజేశారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు సత్యంగౌడ్, ఎం.చందు, బి.నరేష్, సి.విజయ్‌కుమార్‌రెడ్డి, రమేష్, కల్పన కొత్త, పాషా పాల్గొన్నారు.


న్యూ గాంధీనగర్‌లో మాట్లాడుతున్న శ్రీగణేష్

వంద రోజుల్లోనే ఆరు గ్యారెంటీలు అమలు

తిరుమలగిరి మార్చి 24 (ఆంధ్రజ్యోతి) : కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీలను వంద రోజుల్లోనే అమలు చేసిందని, ఈ ఘనత సీఎం రేవంత్ రెడ్డిదేనని పార్టీ సీనియర్ నాయకుడు శ్రీగణేష్ పేర్కొన్నారు. కంటోన్మెంట్ నియోజకవర్గం ఏడో వార్డు పరిధిలోని న్యూ గాంధీనగర్‌లో ఆదివారం పర్యటించి సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని అన్నారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మల్కాజ్‌గిరి లోక్‌సభ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి, కంటోన్మెంట్ అసెంబ్లీ ఉప ఎన్నికలో పార్టీ అభ్యర్థిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. కంటోన్మెంట్ అభివృద్ధి కోసం కృషి చేస్తానని అన్నారు. కాలనీవాసులు శ్రీగణేష్‌ను ఘనంగా సన్మానించారు.


కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహిస్తున్న నాయకులు

లాస్యనందితకు నివాళి

తిరుమలగిరి మార్చి 22 (ఆంధ్రజ్యోతి): కంటోన్మెంట్ ఎమ్మెల్యే లాస్యనందిత రోడ్డు ప్రమాదంలో మృతి చెంది నెల రోజులైనందున బొల్లారం సాధన మందిరం నుంచి రిసాలబజార్ వరకు ఆదివారం కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని నినదించారు. కంటోన్మెంట్ మాజీ బోర్డు సభ్యుడు లోక్‌నాధ్, మార్కెట్ యార్డ్ మాజీ వైస్ చైర్మన్ వేణుగోపాల్ రెడ్డి, కే.జీ.రవికుమార్, బాల్‌రాజ్, డాక్టర్ ఉదయ్‌కిరణ్, బాబు, మంగీలాల్, నాగభూషణం, సుమ, మేరి, చందర్, ప్రవీణ్, శ్రీకాంత్ కుమార్ పాల్గొన్నారు.


అన్నదానం చేస్తున్న కాంగ్రెస్ పార్టీ జీహెచ్ఎంసీ ఎస్సీ సెల్ వైస్ చైర్మన్ డాక్టర్ నరసింహన్

భూలక్ష్మమ్మ ఆలయంలో పూజలు

తిరుమలగిరి మార్చి 24 (ఆంధ్రజ్యోతి) : పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకొని బొల్లారం డౌటన్‌బజార్‌లోని భూలక్ష్మమ్మ ఆలయంలో ఆదివారం జీహెచ్ఎంసీ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ వైస్ చైర్మన్, రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ నరసింహన్, యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి అరవింద్ ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అన్నదానం చేశారు. పరిసర ప్రాంతాలకు చెందిన మహిళా భక్తులు అధికసంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమంలో జీ.వీ.బాల్‌రాజ్, పూర్ణచందర్, రాజు, రాజేష్, జయంతి, ఉదయని, ఉమా, పద్మ, లత, తులసి, ప్రగతి, శివాని, కార్తీక పాల్గొన్నారు.

అంబేడ్కర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడిగా సీతారాంమాదిగ



బౌద్ధనగర్, మార్చి 24 (ఆంధ్రజ్యోతి): సీతాఫల్‌మండి డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ ఎస్సీ, ఎస్టీ, బీసీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడిగా బీదలబస్తీకి చెందిన నందారం సీతారాంమాదిగ నియమితులయ్యారు. ఆదివారం బీదలబస్తీ గ్రౌండ్‌లో నిర్వహించిన సమావేశంలో నందారం సీతారాంమాదిగను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ ఆశయాలకు అనుగుణంగా ఎస్సీఎస్టీ, బీసీ వెల్ఫేర్ కమిటీ పనిచేస్తుందని సీతారాం మాదిగ తెలిపారు. కమిటీలో జీఎం.మల్లేష్, గడ్డం ప్రసాద్, విద్యాసాగర్, భాస్కర్, జీవీ.కృష్ణ, రాజు, గోవర్ధన్, చలపతి, శివప్రసాద్, ఎం.రంజిత్‌కుమార్, వెంకట్, సాయి, సత్యనారాయణ, లక్ష్మి, లలిత సభ్యులుగా ఉంటారని ఆయన తెలిపారు.

పద్మారావుగౌడ్ గెలుపు తథ్యం : సునీత

చిలకలగూడ, మార్చి 24 (ఆంధ్రజ్యోతి): లోక్‌సభ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి పద్మారావుగౌడ్ గెలుపు తథ్యమని మెట్టుగూడ కార్పొరేటర్ రాసూరి సునీత అన్నారు. సికింద్రాబాద్ లోక్‌సభ సీటు పద్మారావుకి కేటాయించడంతో ఆమె ఆనందం వ్యక్తం చేశారు. కార్యకర్తలతో కలిసి మెట్టుగూడలో మిఠాయిలు పంపిణీ చేసి టపాసులు కాల్చారు. పద్మారావు గెలుపు కోసం కృషి చేస్తామని పేర్కొన్నారు.

ఉపఎన్నికలో పోటీకి అవకాశమివ్వాలి

● బీజేపీ నాయకుడు జైనపల్లి శ్రీకాంత్

తిరుమలగిరి మార్చి 24 (ఆంధ్రజ్యోతి): తన సేవలను గుర్తించి కంటోన్మెంట్ అసెంబ్లీ నుంచి ఎమ్మెల్యే అభ్యర్థిగా అవకాశం ఇవ్వాలని బీజేపీ నాయకుడు జైనపల్లి శ్రీకాంత్ అధిష్టానాన్ని కోరారు. కంటోన్మెంట్ ఉప ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థిగా పోటీచేయాలని ఆకాంక్షిస్తూ బొల్లారంలోని డాక్టర్ అంబేడ్కర్ విగ్రహానికి ఆదివారం ఆయన పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ కంటోన్మెంట్ నియోజకవర్గంలో తన కుటుంబం ఎంతో సేవ చేసిందని అన్నారు. కొన్నేళ్లుగా పార్టీ జెండా మోశానని, పార్టీ బలోపేతానికి కృషి చేశానని అన్నారు. పార్టీకి అంకితభావంతో పనిచేస్తానని హామీ ఇచ్చారు. బయటి వారు వద్దు అనే నినాదాలతో కార్యకర్తలు హోరెత్తించారు. కార్యక్రమంలో బీజేపీ 8వ వార్డు అధ్యక్షుడు కిరణ్‌కుమార్ ముదిరాజ్, ఐదో వార్డు అధ్యక్షుడు విజయ్ యాదవ్, నాలుగో వార్డు అధ్యక్షుడు రాజమహేష్, మోండా డివిజన్ అధ్యక్షుడు వీరు, స్థానిక నాయకులు నాగరాజు, మిట్టు, దుర్గాప్రసాద్, వందలాది మంది నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న జైనపల్లి శ్రీకాంత్

మద్యం కోసం వెళ్ళిన వ్యక్తి అదృశ్యం


ప్రవీణ్ యాదవ్ (ఫైల్)

రాంగోపాల్‌పేట్, మార్చి 24 (ఆంధ్రజ్యోతి) : మద్యం కోసం ఇంటి నుంచి వెళ్ళిన వ్యక్తి కనిపించకుండాపోయాడు. మహంకాళి ఎస్ఐ నర్సింగరావు తెలిపిన వివరాల ప్రకారం... బీహార్‌కు చెందిన ప్రవీణ్‌యాదవ్ (28) ఆరు నెలలుగా ఓల్డ్ గాస్మండీ, హిల్‌స్ట్రీట్‌లో నివాసముంటూ స్థానికంగా ఉన్న రాజ్ స్పేర్స్ హార్డ్‌వేర్‌లో పని చేస్తున్నాడు. శనివారం రాత్రి తొమ్మిది గంటల సమయంలో ప్రవీణ్ మద్యం తెచ్చుకుంటానని ఇంటి నుంచి బయటకు వెళ్లాడు. తిరిగి రాకపోవడంతో భార్య రంజుదేవి సమీపంలో నివసించే బంధువుల వద్దకు వెళ్ళి వాకబు చేసింది. ప్రవీణ్ వద్ద ఫోన్ లేకపోవడం, అతడి ఆచూకీ తెలియకపోవడంతో ఆదివారం మహంకాళి పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ మహిళ మృతి

అడ్డగుట్ట, మార్చి 24 (ఆంధ్రజ్యోతి) : రోడ్డు దాటుతుండగా అదుపు తప్పి కిందపడి గాయాలై చికిత్స పొందుతూ ఓ మహిళ మరణించింది. లాలాగూడ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ పల్లే పద్మ తెలిపిన వివరాల ప్రకారం... తార్నాక పెట్రోల్ పంపు వద్ద శనివారం 55 ఏళ్ల మహిళ రోడ్డు దాటుతుండగా ఆర్టీసీ బస్సు రావడంతో వెనక్కి జరిగి కింద పడిపోయింది. తలకు తీవ్ర గాయాలు కావడంతో ఆమెను అంబులెన్స్‌లో గాంధీ ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందింది. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.


సికింద్రాబాద్ లోక్‌సభ బీఆర్ఎస్ అభ్యర్థి పద్మారావును ఆదివారం అడ్డగుట్ట డివిజన్ ఇందిరాలక్ష్మినగర్ మహిళా సంఘం ప్రతినిధులు వెంకటలక్ష్మి, ఇందిర, అడ్డగుట్ట బీఆర్ఎస్ నాయకురాలు వసంత కలిసి సన్మానం చేశారు. (అడ్డగుట్ట,ఆంధ్రజ్యోతి)


సికింద్రాబాద్ లోక్‌సభ బీఆర్ఎస్ అభ్యర్థిగా ఎంపికైన పద్మారావుగౌడ్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న కార్పొరేటర్లు సామల హేమ, కంది శైలజ, సునీత. చిత్రంలో మాజీ ఉపముఖ్యమంత్రి మహమూద్‌మూద్ అలీ ఉన్నారు. (బౌద్ధనగర్, ఆంధ్రజ్యోతి)

హోలీ కోసం చిత్రకళా ప్రదర్శన

మారేడుపల్లి, మార్చి 24 (ఆంధ్రజ్యోతి): హోలీని పురస్కరించుకొని మారేడుపల్లి, అశ్విని నగర్ కాలనీలో శనివారం బలరాం ఆర్ట్స్ అకాడమీ అధ్యక్షుడు, చిత్రకారుడు మడిపడగ శ్రీకాంత్ ఆనంద్ ఆధ్వర్యంలో చిత్రకళా ప్రదర్శన ప్రారంభించారు. దివంగత ప్రముఖ చిత్ర కళాకారుడు మడిపడగ బలరాం ఆచార్య గీసిన చిత్రకళలను ప్రదర్శించారు. చేతితో గీసిన చిత్రాలతో పాటు డిజిటల్, కోలాగ్రాఫ్, టేబుల్ ఆర్ట్ షో వంటి విభిన్నమైన చిత్రాలు ప్రదర్శనలో చూపరులను ఆకట్టుకున్నాయి. హోలీ పండుగ కోసం చిత్రాలను తీర్చిదిద్దారు.


ప్రదర్శనలో ఉంచిన చిత్రాలు

చర్లపల్లి, హాఫీజ్‌పేట్ మార్గంలో హాల్ట్ స్టేషన్లు ఏర్పాటుచేయాలి

సికింద్రాబాద్ రైల్వేస్టేషన్, మార్చి 24 (ఆంధ్రజ్యోతి): చర్లపల్లి, హఫీజ్‌పేట్ మార్గంలో రైలు హాల్ట్ స్టేషన్లు ఏర్పాటు చేయాలని రైలు ప్రయాణికుల సంఘం ప్రధానకార్యదర్శి నూర్ అలీ ఒక ప్రకటనలో కోరారు. ఘట్‌కేసర్ నుంచి లింగంపల్లికి కొత్తగా రైలు ప్రవేశపెట్టినప్పటికి స్టేషన్లు నివాస స్థలాలకు దగ్గర లేనందున ప్రయాణికుల స్పందన లేదని అన్నారు. ఉప్పరిగూడ, ఆనంద్‌బాగ్, లయోలా కాలేజీ, అల్వాల్ ప్రాంతాల్లో స్టేషన్లు కావాలని ప్రజలు కోరుకుంటున్నారని ప్రకటనలో పేర్కొన్నారు. అభివృద్ధి పనుల కోసం కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేయాలని కోరారు.


ప్రపంచ కవితా దినోత్సవం సందర్భంగా రవీంద్రభారతిలో ఆదివారం సాయంత్రం కవి సంధ్య పత్రికను ఆవిష్కరిస్తున్న ప్రముఖ కవి శివారెడ్డి, కవిసంధ్యా నిర్వాహకుడు కవి శిఖామణి కవులు కొప్పర్తి వెంకటరమణ, వాడ్రేవు చినవీరభద్రుడు, యార్లగడ్డ రాఘవేంద్రరావు, శీలా సుభద్రాదేవి తదితరులు - రవీంద్రభారతి (హైదరాబాద్)

డీసీసీ ఉపాధ్యక్షుడిగా మహేష్‌కుమార్

రాంగోపాల్‌పేట్, మార్చి 24 (ఆంధ్రజ్యోతి) : కాంగ్రెస్ పార్టీ సికింద్రాబాద్ జిల్లా ఉపాధ్యక్షుడి గా రాంగోపాల్‌పేట్ డివిజన్‌కు చెందిన కఠారి మహేష్‌కుమార్ నియమితులయ్యారు. ఈ మేరకు జిల్లా అధ్యక్షులు అనిల్‌కుమార్ యాదవ్ నియామకపు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా మహేష్‌కుమార్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన అనిల్‌కుమార్ యాదవ్‌కు, ఏఐసీసీ అధ్యక్షులు మల్లిఖార్జున్ ఖర్గే, మాజీ అధ్యక్షులు రాహుల్ గాంధీ, ఏఐసీసీ ఇన్‌చార్జి దీప్‌దాస్ మున్షీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. పార్టీని మరింత బలోపేతం చేసేందుకు, యువతను పార్టీ వైపు నడిపించేందుకు కృషిచేస్తానని, రాబోయే లోక్‌సభ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థి విజయానికి కృషి చేస్తానన్నారు.

వెటరన్స్ క్రికెట్ విజేత హైదరాబాద్ హీరోస్

హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి క్రీడాప్రతినిధి): వెటరన్స్ క్రికెట్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ (వీసీఏటీ) ఆధ్వర్యంలో నిర్వహించిన మాస్టర్స్ ప్రీమియర్ లీగ్ (ఎంపీఎల్)లో హైదరాబాద్ హీరోస్ జట్టు విజేతగా నిలిచింది. ఆదివారం జరిగిన ఎంపీఎల్ ఫైనల్లో తొలుత బ్యాటింగ్ చేసిన హైదరాబాద్ 5 వికెట్ల నష్టానికి 157 పరుగులు చేసింది. ఛేదనలో రంగారెడ్డి రాయల్స్ 7 వికెట్లు కోల్పోయి 119 పరుగులే చేసి పరాజయం పాలైంది. విజేత, రన్నరప్ జట్లకు హెచ్‌సీఏ అధ్యక్షుడు జగన్‌మోహన్ రావు ట్రోఫీలను, నగదు బహుమతులను ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వెటరన్ క్రికెటర్లు వర్ధమాన, యువ క్రికెటర్లకు స్ఫూర్తిప్రదాతలని కొనియాడారు. ఎండ, వయసును లెక్క చేయకుండా పోటాపోటీగా ఆడిన ఇరు జట్ల క్రికెటర్లను అభినందించారు. ఈ కార్యక్రమంలో వీసీఏటీ వ్యవస్థాపక సభ్యుడు కన్నన్, సురేంద్ర అగర్వాల్, ఎస్వీవై రెడ్డి, జితేంద్ర తదితరులు పాల్గొన్నారు.


మట్టల ఆదివారంలో భాగంగా ఆజాద్‌చంద్రశేఖర్‌నగర్ బస్తీలో పాస్టర్ డేవిడ్ ఆధ్వర్యంలో ర్యాలీ (అడ్డగుట్ట, ఆంధ్రజ్యోతి)


తుకారాంగేట్ పోలీస్‌స్టేషన్ పక్కన ఉన్న ప్రార్థనమందిరంలో పాస్టర్ కుమార్ ఆధ్వర్యంలో ఏసుక్రీస్తు సిలువ సందేశాలను వివరిస్తూ ప్రత్యేక ప్రార్థనలు చేశారు. (అడ్డగుట్ట,ఆంధ్రజ్యోతి)

టీచర్లకు 'టెట్' టెన్షన్

(5వ పేజీ తరువాయి)

ఇందులో దాదాపు 25 శాతం మంది రిటైర్‌మెంట్‌కు దగ్గరలో ఉన్నారు.

ఎస్‌జీటీలకు టెట్-1 తప్పనిసరి..

స్కూల్ అసిస్టెంట్ ప్రమోషన్ కోసం ఎదురుచూస్తున్న సెకండరీ ఎడ్యుకేషన్ టీచర్(ఎస్‌జీటీ)లు తప్పనిసరిగా టెట్-1 రాయాల్సిన పరిస్థితి నెలకొంది. ఇందులో అర్హత సాధిస్తేనే రానున్న రోజుల్లో వారికి ఎస్ఏ పదోన్నతి దక్కనుంది. అలాగే, ఇప్పటికే స్కూల్ అసిస్టెంట్ కేటగిరీలో ఉద్యోగం పొందిన వారు సైతం టెట్-2 రాయాల్సి ఉంది. భవిష్యత్‌లో లభించే హెచ్ఎం, గెజిటెడ్ హెచ్ఎం లాంటి పదోన్నతులకు కూడా టెట్-1 ప్రామాణికంగా తీసుకునే పరిస్థితి ఉండడంతో వారు కూడా ఇందులో పాస్ కావాలి. కాగా, ఎన్‌సీటీఈ తాజా నిబంధనలతో ఎస్‌జీటీలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. 2010 నుంచి 2017 వరకు నిర్వహించిన టీచర్ రిక్రూట్‌మెంట్ టెస్ట్(టీఆర్‌టీ)లో ఉద్యోగం పొందిన ఉపాధ్యాయులు టెట్‌లో అర్హత సాధించేందుకు ప్రయత్నిస్తుండగా.. 1995 తర్వాత నుంచి ఉద్యోగంలో చేరిన వారు ఒత్తిడికి లోనవుతున్నారు. ఎందుకంటే వారందరూ దాదాపు రిటైర్‌మెంట్‌కు దగ్గరగా ఉండడంతో పరీక్ష రాయడం కష్టం.

ఎన్నికలకు ముందు కొందరికి న్యాయం..

ఉపాధ్యాయుల పదోన్నతులపై బీఆర్ఎస్ ప్రభుత్వం ఏళ్ల తరబడి ఊరిస్తూ వచ్చింది. ఇదిగో.. అదిగో.. అంటూ సంవత్సరాలుగా కాలయాపన చేసింది. దీంతో చాలామంది ప్రమోషన్లు పొందకుండానే రిటైర్ అయ్యారు. అసెంబ్లీ ఎన్నికలు సమీపించిన తరుణంలో గతేడాది సెప్టెంబర్, అక్టోబర్‌లో కొంతమందికి హడావుడిగా ప్రమోషన్లు ఇచ్చారు. తర్వాత షెడ్యూల్ రావడంతో ప్రక్రియకు బ్రేక్ పడింది. అప్పుడు ఎస్‌జీటీలు స్కూల్ అసిస్టెంట్ కేడర్‌కు వెళ్లగా.. స్కూల్ అసిస్టెంట్లు.. హెచ్ఎంలుగా, గెజిటెడ్ హెచ్ఎంలుగా పదోన్నతి పొందారు. వారందరూ టెట్ నిబంధన లేకుండానే ప్రమోషన్ తీసుకున్నారని, ఇప్పుడు తమకు తప్పనిసరి చేయడం ఎంతవరకు న్యాయమని పలువురు ఎస్‌జీటీలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న విద్యా కార్యక్రమాలతోపాటు అభ్యసన శిక్షణకు హాజరవుతూ విద్యార్థులకు మెరుగైన బోధన అందిస్తున్నామని, ఇలాంటి పరిస్థితుల్లో తమకు టెట్‌ను అర్హతగా చూపించడం తగదని వాపోతున్నారు. డీఈడీ, బీఈడీ పూర్తిచేసిన అభ్యర్థులకు టెట్ నిర్వహించి, టీఆర్‌టీ ద్వారా ఉద్యోగాలు ఇవ్వడం శుభపరిణామమని, తమకు టెట్‌ను ప్రతిబంధకంగా చూపి ప్రమోషన్లు అడ్డుకోవద్దని ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

కోచింగ్ తీసుకునేందుకు పరుగులు..

రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన టెట్ నోటిఫికేషన్ నేపథ్యంలో డీఈడీ, బీఈడీ పూర్తిచేసిన అభ్యర్థులతో పాటు పలువురు ఎస్‌జీటీలు, స్కూల్ అసిస్టెంట్లు సైతం కోచింగ్ తీసుకుంటున్నారు. ఇందులో భాగంగా కొందరు ఆఫ్‌లైన్‌లో సెంటర్లకు వెళ్తుండగా, మరి కొందరు ఆన్‌లైన్‌లో ఇంటి నుంచే శిక్షణ పొందుతున్నారు. భవిష్యత్ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని ముందస్తుగా టెట్‌ను సాధిస్తే బాగుంటుందనే పట్టుదలతో ఉన్నారు. ఏదేమైనా ప్రభుత్వ ఉపాధ్యాయులకు టెట్ అర్హత పరేషాన్ చేస్తోందని చెప్పవచ్చు.

కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలి

● ఎంపీ ఆర్.కృష్ణయ్య

రాంనగర్, మార్చి 24 (ఆంధ్రజ్యోతి): కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని రాజ్యసభ సభ్యుడు ఆర్. కృష్ణయ్య డిమాండ్ చేశారు. ఆదివారం విద్యానగర్‌లో కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో పాల్గొన్న కృష్ణయ్య మాట్లాడుతూ.. రాష్ట్రంలో పలు విభాగాల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు లక్షా యాభైవేలమంది ఉన్నారనీ, సుమారు 17 ఏళ్ల నుంచి పనిచేస్తున్నారన్నారు. తమిళనాడు, కేరళ, పశ్చిమబెంగాల్, పంజాబ్, రాజస్థాన్ తదితర రాష్ట్రాలలో కాంట్రాక్ట్ ఉద్యోగులను పర్మినెంట్ చేశారని, అదే తరహాలో రాష్ట్రంలో పనిచేస్తున్న వారిని పర్మినెంట్ చేయాలన్నారు. కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జాతీయ కన్వీనర్ గుజ్జ కృష్ణ, నాయకులు భరత్, నీల వెంకటేష్, పి.సుధాకర్, వెంకటేష్, నందగోపాల్, రామ్మోహన్, జి.ఉదయ్‌నేత తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఎంపీ ఆర్.కృష్ణయ్య